క్లుప్తంగా

పామాయిల్ తోటలో వరి!



పామాయిల్ తోటలో వరికి ముందు సాగు చేసిన జీలుగు

కరకగూడెం: సాధారణంగా ఒకే పొలంలో ఒకే సారి రెండు పంటలు పండించడం అరుదు. అయితే కరకగూడెం మండలంలోని మోతె గ్రామానికి చెందిన ఓ రైతు గ్రామంలోని పామాయిల్ తోటలో అంతర పంటగా వరిని పండించేందుకు సమాయత్తమవుతున్నాడు. అందులో భాగంగా ముందుగా పాయిల్ తోటలు జీలుగును (పచ్చిరొట్ట) సాగు చేశారు. కొద్ది కాలం తరువాత దానిని భూమిలో కలియ దున్ని ఆపై వరిని పండిస్తాడు. దున్నిన జీలుగు లు కుళ్లిపోయి భూమికి సేంద్రియ ఎరువుగా మారతాయి. ఆపై వరి సాగుకు బలం చేకూరు తుంది. అయితే పామాయిల్ తోటలో వరి సాగు పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

నీటి నిల్వలు ఉండొద్దు..



గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్యులు

పినపాక: ఇంటి ఆవరణలో నీటి నిల్వలు, వాటర్ ట్యాంకులలో పాచి లేకుండా చూసు కోవాలని పినపాక ప్రాథమిక వైద్యురాలు దుర్గ భవాని అన్నారు. ఈ మేరకు బుధవారం మం డల పరిధిలోని తోగోడం గ్రామంలో ఏఎన్ ఎం, ఆశ వర్కర్లతో కలిసి పర్యటించారు. ఇం టింటికీ తిరిగి దోమలు నివారణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఇం టిలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఇంటి ఆవరణలో బ్లీచింగ్ పౌడర్ చల్లు కోవాలని సూచించారు. అనంతరం పం చాయతీ కార్యాలయం ఆవరణలో హెల్త్ క్యాం ప్ నిర్వహించారు. గ్రామస్తులకు ఫీవర్ పరీక్ష లు, బ్లడ్ టెస్టులు నిర్వహించారు. అనంతరం మందులు ఉచితంగా అందజేశారు.

ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

గుండాల: కేజీబీవీ విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా స్థానిక కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని పాఠశాలలో విద్యార్థులకు అం దిస్తున్న మెనూ, ఇతర మౌలిక సదుపాయా లను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ.. ఎన్నో సంవత్స రాలుగా చాలీచాలని వేతనాలతో సేవలంది స్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాల న్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపా ధ్యాయులు సమస్యలు పరిష్కరించి ఆశ్రమ పాఠశాలలో పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే వారికి పదోన్నతులు కల్పిం చాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాథీరామ్, మం డల నాయకులు బాలస్వామి, రూప్ సింగ్ వెం కటేశ్వర్లు, రవి, సురేష్ పాల్గొన్నారు.

రేగాకు పలువురి పరామర్శ

కరకగూడెం: ఇటీవల మాతృ వియోగం కలిగిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును బుధ వారం మండలంలోని కుర్నవెల్లి గ్రామంలో గల ఆయన స్వగృహంలో మాజీ సీఎం కేసీఆర్ వ్యక్తిగత సహాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి, పాల్వంచకు చెందిన విద్యావేత్త భరత్ కుమార్ పరామర్శించారు. రేగా మాతృమూర్తి నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంతకుముందు వివిధ పార్టీల నాయకులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కాంతారావును పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పినపాక, కరక గూడెం మండలాల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, రావుల సోమయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఆర్థిక సాయం

చంద్రుగొండ: మండలంలోని మహమ్మద్ నగ ర్ గ్రామానికి చెందిన షేక్ పెంటుసాహేబ్–ఫాతిమా దంపతుల కుమార్తె వివాహ ఖర్చుల నిమిత్తం అశ్వారావుపేట మాజీ శాసనసభ్యుడు మెచ్చ నాగేశ్వరరావు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఆ నగదును బీఆర్ఎస్ పార్టీ తిప్పనపల్లి గ్రామ కమిటీకి అప్పగించగా.. వారు బుధవారం పెంటుసాహేబ్ ఇంటి వద్ద అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కళ్లెం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గుగులోతు రమేష్, నాయకులు గాద లిం గయ్య, సయ్యద్ హుస్సేన్, బాదుషా, సయ్యద్ యాకూబ్ అలీ, అల్లా బక్షి పాల్గొన్నారు.

ఉచిత సేవలకు ‘బంక్’

- పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలకు స్వస్తి
- ఏజెన్సీ కావడంతో ఇష్టారాజ్యం
- పట్టించుకోని అధికారులు



భద్రాచలంటౌన్: ఏ పెట్రోల్ బంకు వద్ద చూసిన వాహనాల రద్దీ కనిపిస్తోంది. కాని ఆ బంకుల్లో నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు ఉండడం లేదు. పెట్రోల్ బంక్ యాజమాన్యాలు ఇంధన ధర ల్లోనే వాహనాల టైర్లకు ఉచిత గాలి, తాగునీరు, మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలను అందిం చాలి. కానీ భద్రాచలం డివిజన్‌లో పరిధిలోని బం కుల్లో చాలా వరకు ఆ పరిస్థితి లేదు. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం డివిజన్‌లో అడిగేవారు ఉం డరని బంకుల యాజమాన్యాలు భావించినట్లు కనిపిస్తోంది.

5 నుంచి 10పైసలు చార్జ్

పెట్రోల్ బంకులు వెళ్లే ప్రతి ఒక్కరు సాధారణంగా తమ వాహనాలకు పెట్రోల్, డీజిల్ పోయించుకుని వెళ్లిపోతారు. కానీ బంకుల్లో పెట్రోల్‌తో పాటు మరి కొన్ని సేవలను కూడా పొందే హక్కు ఉంటుంది. ధరలు పెరిగిన ప్రతిసారీ ఇంధన పన్ను శాతాలలో మార్పు లేకపోయినా వినియోగదారుల జేబుల నుంచి ఈ సౌకర్యాల కోసం మాత్రం వసూళ్లు తప్ప నిసరిగా చేస్తున్నారు. వినియోగదారులకు అందిం చాల్సిన సేవల కోసం బంకుల్లో ప్రస్తుతం లీటరుపై 5–10 పైసలు వసూలు చేస్తున్నారు. అయితే ఆ సేవలు అందిస్తున్న బంకులు మాత్రం మచ్చుకైనా కానరావు. వినియోగదారులు ప్రశ్నిస్తే బంకుల నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తారన్న ఆరోపణలు ఉన్నాయి.

అందించాల్సిన సేవలు ఇవి..

భద్రాచలం డివిజన్ వ్యాప్తాంగా సుమారు 15 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ప్రతి బంకులోను సౌక ర్యాలను నిర్వాహకులు గాలికొదిలేసిన పరిస్థితి. వాస్తవానికి ప్రతి బంకులో వాహనాల టైర్లకు ఉచితంగా గాలి నింపాలి. శుద్ధి చేసిన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విశ్రాంతి గది, ప్రథమ చికిత్స కిట్, అత్యవసర సమయంలో వినియోగిం చుకునేందుకు వీలుగా ఫోన్ సౌకర్యం కల్పించాలి. అలాగే ఇంధన కొలతలపై సందేహాలను నివృత్తి కోసం కొలత పాత్రలు, నాణ్యతను పరీక్షించే సామ గ్రి, కంప్లైంట్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలి. టీ, స్నాక్స్ పాయింట్ కూడా ఏర్పాటు చేయాలి. బంకు ల్లో ఈ సౌకర్యాలేవీ ఎక్కడా కానరావు. చాలా చోట్ల బంకుల్లో మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉండడంతో ప్రజలు ప్రశ్నిస్తే నిర్లక్ష్య సమాధానం చెపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఉచితాలపై వసూల్..

వినియోగదారులకు ఉచితంగా అందించాల్సిన సేవలకు కొన్ని బంకుల యాజమాన్యాలు డబ్బులు వసూల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశ్నించిన వాహ నదారులపై దౌర్జన్యాలకు పాల్పడిన ఘటనలు లేక పోలేదు. ప్రస్తుతం ట్యూబ్‌లెస్ టైర్ల వాహనాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రతి బంకులో నైట్రో జన్ గ్యాస్ టైర్లలో నింపే ఏర్పాటు చేయాలి. కనీసం తతాగు నీరు, టైర్లలో గాలి ఉచితంగా నింపాలి. నాణ్యతా ప్రమాణాలు తెలుసుకునేందుకు వీలులేదు. ఫిర్యాదు చేసేందుకు పిర్యాదుల బాక్కు లుతో పాటు సంబంధిత ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారి ఫోన్ నంబర్లు కానరావు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు స్పందించి కనీస సౌకర్యాల కోసం వినియోగదారులు చెల్లిస్తున్న సోమ్ముకు తగ్గట్లు ఏర్పాటు కల్పించే విధంగా చర్యలు తీసు కోవాలని వాహనదారులు కోరుతున్నారు.

అవగాహన కల్పించాలి

ఏజెన్సీ ప్రాంతం కావాడంతో చాలా వరకు ప్రజలకు పెట్రోల్ బంకులలో కల్పించే సౌకర్యాలపై అవగాహన లేదు. దీంతో వారు సేవల గురించి పట్టించుకోకుండా పెట్రోల్ పోయించుకుని వెళ్లిపో తారు. సంబంధిత అధికారులు పెట్రోల్ బంకుల్లో వాహనదారులకు అందించే సేవల గురించి అవ గాహన కల్పించాలి.

– సందీప్, భద్రాచలం

నిబంధనలు పాటించాలి

పెట్రోల్ బంకుల యాజమాన్యాలు తప్పనిసరిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలు పాటించాలి. వినియోగదారులు పరిశుభ్రమైన మరుగుదొడ్లతో పాటు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలి. వాహన దారుల నుంచి ఫిర్యాదులు వస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాం.

– ధనియాల వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జ్ తహసీల్దార్, భద్రాచలం

రూ.65 లక్షలతో మరుగుదొడ్లు

భద్రాచలంటౌన్: భద్రాచలం కూనవరం రోడ్డులోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా సీఎస్ఆర్ నిధులు రూ.65 లక్షల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను ఐటీ డీఏ పీఓ బి.రాహుల్‌తో కలిసి ఎమ్మెల్యే తెల్లం వెంక ట్రావు బుధవారం ప్రారంభించారు. భద్రాచలం లోని సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే పర్యాటకులు, భక్తులు సౌకర్యార్థమే వీటిని నిర్మించి నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ దామోదర్ రావు, గ్రామపంచాయతీ ఈఓ శ్రీనివాస్, ఐటీసీ అధికారులు శ్యామ్ కిరణ్, చంగల్ రావు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



టాయిలెట్స్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, పీఓ

నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

దమ్మపేట: మండల పరిధిలోని గ్రామాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తామని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్ అన్నారు. బుధవారం మండలంలోని లింగాలపల్లి సబ్ స్టేషన్ లో 5 ఎంవీఏ కెపాసిటీ కల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను రూ.1.2 కోట్ల వ్యయంతో 8 ఎంవీఏగా ఎస్ఈ సమ క్షంలో మార్చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీని పెంచిన కారణంగా మండలంలోని జమేదారుబం జర, లింగాలపల్లి, గోపాలపురం, మల్లారం, అప్పా రావుపేట, లింగాలపల్లి గ్రామంలో గల వినియోగ దారులకు, రైతులకు నాణ్యతతో కూడిన నిరంతర విద్యుత్ అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈలు నందయ్య, వెంకటేశ్వర్లు, ఏడీ ఈలు వెంకటరత్నం, రాంబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



లింగాలపల్లి సబ్ స్టేషన్ వద్ద మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

అడ్డగోలుగా పశువులను వదిలితే చర్యలు

మణుగూరుటౌన్: రోడ్లపై పశువులు వాహనదారు లకు, పాదచారులకు ప్రమాదకరంగా మారాయని, అలాంటి సంఘటనలు జరగకుండా యజమానులు సహకరించాలని కమిషనర్ టి.ప్రసాద్ తెలిపారు. బుధవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. రోడ్డుపైకి పశువులు రాకుండా చూసుకునే బాధ్యత యజమానులపై ఉందని, ఎవరైనా విరు ద్ధంగా ప్రవర్తిసేత చట్టం ప్రకారం చర్యలు తీసుకుం టామని తెలిపారు.

పెదవాగు రింగ్‌బండ్ పరిశీలన



రింగ్ బండ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ సీహెచ్‌వీ రామకృష్ణ

అశ్వారావుపేట: మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టు రింగ్‌బండ్‌ను తహసీల్దార్ సీహెచ్‌వీ రామ కృష్ణ బుధవారం పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రింగ్‌బండ్‌ను ఇరిగేషన్ డీఈఈ ఏ కృష్ణ తోపాటు ఆయన పరిశీలించారు. రింగ్‌బండ్ ఇటీ వల వర్షాలకు కోతకు గురవడంతో ప్రస్తుతం జరు గుతున్న పనులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈమేరకు రింగ్‌బండ్‌కు ఇసుక బస్తా లను అమరుస్తున్న పనులను పరిశీలించారు. 1000 బస్తాలు అమర్చాల్సి ఉండగా ఇప్పటికి 250 బస్తాలను అమర్చినట్లు గుర్తించారు.

గులాబీ జెండా ఎగరాలి



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం: స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం లో గులాబీ జెండా ఎగరాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్, కోకన్వీనర్ కణితి రాముడు, ఎండి.జానీ పాషాలు పిలుపునిచ్చారు. బుధవారం తాటివారి గూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్ష తన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాడు ప్రతి పల్లెలో తెలంగాణ కోసం గ్రామసభల్లో ఏకగ్రీవ తీర్మానాలు జరిగాయని, మళ్లీ అదేబాటలో స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండాలు ఎగిరే విధంగా ప్రతి ఒక్కరూ కష్ట పడి పనిచేయాలని సూచించారు. పార్టీ నాయకులు తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, వాగే కిట్టు, నర్సింహారావు, సోడి సురేష్, ఉయిక రమేష్, అజ్మీరా రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపునకు 983 మంది హాజరు



మణుగూరురూరల్: ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

భద్రాచలంటౌన్: భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాల యంలో మూడు రోజుల నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపులు 983 మంది హాజరై 768 మంది తమ ఆధార్ సమస్యలను పరిష్కరించుకున్నారని ఆర్డీఓ దామోదర్ రావు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో మూడు రోజులు పాటు నిర్వహిం చిన ఈ మెగా ఆధార్ క్యాంపు బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కొత్త ఆధార్ కొరకు నమోదులు 149 మం ది ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచిం చారు. ఇంకా ఆధార సవరణలు, ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయవలసిన వారు తమ మండలాల్లో ఉన్న ఆధార్ కేంద్రాలను సంప్ర దించవచ్చని తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, భద్రాచలం బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్‌తో పాటు త్వరలో పంచాయతీ కార్యాలయం లో ఆధార్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. భద్రాచలం ఇన్‌చార్జ్ తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఏఓ రాజేంద్రనాథ్, వంశీ, భూక్య మోహన్, సత్యేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం తనిఖీ

మణుగూరురూరల్: మండలంలోని వాసవినగర్ గిరిజనభవన్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ కేం ద్రాన్ని మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎం పీడీఓ తేళ్లూరి శ్రీనివాసరావులు బుధవారం సంద ర్శించారు. కేంద్రంలో జరుగుతున్న ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మణుగూరులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం నేటి తో ముగియనున్నదని, మణుగూరు సబ్ డివిజన్ లోని నాలుగు మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాంప్ పొడిగించాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాల యంలో నిర్వహిస్తున్న మెగా ఆధార్ కార్డు క్యాంపు తేదీలను పొడిగించాలని సీపీఎం పార్టీ పట్టణ కార్య దర్శి గడ్డం స్వామి బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఆధార్ సమస్యలను పరిష్కారించుకునేం దుకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావడం వల్ల చాలా మంది సమస్య పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. ఆధార్ అప్డేట్ కోసం క్యాంపునకు వచ్చిన వారికి ఇతర రెవెన్యూ సర్టిఫికెట్లు అవసరం కావడంతో వెనదిరిగి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఉం దని, ఇటువంటి సమస్యల కారణంగా ఆధార్ మెగా క్యాంపును మరో మూడు రోజులు పొడిగిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎంబీబీఎస్ సీటు

చంద్రుగొండ(అన్నపురెడ్డిపల్లి): మండలంలోని రాజపురం గ్రామానికి చెందిన కంచు హరిప్రియ పేదరికాన్ని జయించి చిన్ననాటి కలను నెరవేర్చుకుంది. జూన్ 14న విడుదలైన నీట్ ఫలితాల్లో 443 మార్కులతో రాష్ట్ర స్థాయి లో 2334 ర్యాంకు సాధించింది. ఎంబీబీఎస్ సీటు పొందింది. తల్లిదండ్రులు వెంకటేశ్వ రావు, వెంకటకుమారి ఆర్థిక కష్టాలను అధిగ మించి కుమార్తె చదువుకు అండగా నిలిచారు.

నవోదయకు ఎంపిక

మణుగూరుటౌన్: ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులు రామటెంకి స్నితిక్, సాలెద్ర ప్రీతం యాదవ్‌లు ఎంపికైనట్లు చైర్మన్ ఎండి.యూసఫ్ షరీఫ్ బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలిపారు. విద్యార్థులను అభినందించి సత్కరించారు. కరె స్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్స్ యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, నరేంద్ర, సురేశ్, ఉపాధ్యా యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యేల తీరుతోనే అన్యాయం’

బూర్గంపాడు: జిల్లాలోని ఎమ్మెల్యేల అసమర్థత తోనే సీతారామ ప్రాజెక్ట్ నుంచి ఖమ్మం జిల్లాకు సాగునీరు తరలిస్తున్నారని, స్థానిక రైతాం గానికి అన్యాయం జరుగుతోందని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ బూసి రెడ్డి శంకర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సీతారామ ప్రాజెక్ట్ నీటిని ఖమ్మం జిల్లాకు తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యేలు అడ్డుకోలేకపోయారని విమ ర్శించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మేల్కోనాలని ఆయన హితవు పలికారు.

అటవీ అధికారుల తీరుపై ధర్నా



మామిడిగూడెంలో ధర్నా చేస్తున్న గిరిజనులు

చర్ల: అటవీశాఖ అధికారుల తీరును నిరసిస్తూ సీపీ ఎం, తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం, తెలం గాణా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మామిడిగూడెంలో ప్రధాన రహ దారిపై గ్రామానికి చెందిన గిరిజనులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఏళ్ల తరబడిగా పోడు కొట్టి సాగు చేసుకుంటున్న 120 ఎకరాల భూముల్లో పత్తి సాగుచేసుకుంటే ఆ మొక్కలను అటవీశాఖ అధికారులు పీకి వేశారని అన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. దీంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న సీఐ రాజువర్మ ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్, సిబ్బందితో ఆం దోళన వద్దకు చేరుకుని గిరిజనులతో మాట్లాడారు. ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం సరికాదని, సమస్యలు ఉంటే సంబంధిత శాఖ అధికారుల వద్దకు వెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. దీంతో గిరిజనులు రాస్తారోకోను విరమించారు. తెలం గాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్, తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బందెల చం టి, మామిడిగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మణుగూరురూరల్: మండలంలోని తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పద్మగూడెం గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలో జరిగిన శాఖా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్తులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నార న్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పం దించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని, బావుల్లో క్లోరినేషన్ చేయాలని, పారిశుధ్య కార్యక్ర మాలను చేపట్టాలని తదితర ససమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సీపీఐ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా వీరబోయిన సత్యనారాయ ణ, సహాయ కార్యదర్శిగా పరాల శ్రీను, గౌరవ అధ్యక్షుడిగా వీరబోయిన మల్లయ్యలతో పాటు ఏడుగురు సభ్యులతో నూతన గ్రామశాఖ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, వేర్పుల నరేష్, ఆధర్ల రాములు, యనమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రం మృతి తీరని లోటు

దుమ్ముగూడెం: మండలంలోని మంగ్యాయిబాడ్వ గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు కల్లూరి వీర భద్రం మృతి పార్టీకి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుంచి కిందపడి మృ తి చెందిన కల్లూరి వీరభద్రం మృతదేహాన్ని బుధ వారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, రేపా కుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

దుమ్ముగూడెం: మండలంలోని పెద్దనల్లబల్లి గ్రామంలో కోట్ల శాంతారాం తన భార్య హేమలత జ్ఞాపకార్థం 25 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెం కట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని వాటిని అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం సైకిళ్లు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గా ప్రసాద్, మట్టా శివాజీ, లంకా శ్రీనివాసరావు, కను బుద్ధి దేవా తదితరులు పాల్గొన్నారు.



సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

షూస్ పంపిణీ

చంద్రుగొండ: మండల పరిధిలోని గుర్రాయిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలోని పలువురు విద్యార్థులకు బుధవారం పాఠశాల హెచ్ఎం ప్రవీణ, అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి వారి సొంత డబ్బు లతో షూస్, సాక్సులు బహుకరించారు. ఈ కార్యక్ర మంలో పోకలగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు సూరయ్య, సీఆర్పీ పరమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైకుంఠధామంలో వసతుల లేమి

- అంధకారంలోనే అంత్యక్రియలు
- నీరు, వెలుతురు ఏర్పాటులో నిర్లక్ష్యం
- భయాందోళనలో ప్రజలు

మణుగూరురూరల్: వైకుంఠధామంలో వసతుల లేమి కొట్టొచ్చినట్లు దర్శనమిస్తోంది. మండలం లోని ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్మశాన వాటిక అంధకారంలో మగ్గిపోతోంది. కనీస మౌలిక వసతులు సైతం లేక పోవడంతో అప్పటికే శోకసంద్రంలో అక్కడికి వచ్చిన బాధిత కుటుంబాలకు సౌకర్యాల లేమితో మరింత ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.



వసతులు లేని వైకుంఠధామం ఇదే..

కనీస సౌకర్యాలు కరువు

వైకుంఠధామానికి వెళ్లేందుకు సరైన మార్గం, నీటి వసతి కూడా లేదు. రాత్రి వేళల్లో శ్మశానవాటికలో విద్యుత్ దీపాలు లేవు. దీంతో చీకట్లో ఎక్కడ ఏముందో.. ఎక్కడ విష పురుగులు ఉన్నాయోనన్న భయాందోళనల్లో బాధిత కుటుంబాలు బిక్కుబిక్కు మంటూ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వ హించేటప్పుడు చీకటిమయం కావడంతో ఆ ప్రాం తమంతా సెల్ ఫోన్ లైటింగ్‌లతోనే పుట్టెడు దుఃఖం లోనూ ఆ కుటుంబాలు అంత్యక్రియలు జరిపించు కోవాల్సిన దుస్థితి.

నిర్వహణ గాలికి..

అంత్యక్రియలు జరిపించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ గ్రామపంచాయతీలో వైకుంఠధా మాలను ఏర్పాటు చేసింది. ఈ వైకుంఠధామాల నిర్వహణ బాధ్యతలను పంచాయతీ అధికారులు, పాలకులపైనే ఉంటుంది. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత ఆ వైకుంఠధామాలను పట్టించు కునే నాథుడే కరువయ్యారు. సదరు గ్రామపం చాయతీలోని వైకుంఠధామంపై ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వైకుంఠధామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ సదుపాయం లేదు..

సంప్రదాయాలకు విలువలు ఇస్తూ.. ఎంతో గౌరవం అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు. ఆ అం త్యక్రియలు నిర్వహించేందుకు రాత్రి వేళల్లో బాధి తులు పడే ఇబ్బందులు వర్ణనాతీతం. పుట్టెడు దుఃఖంలో ఉండే వారికి వసతుల లేమి మరింత చేదు అనుభవాన్ని మిగిలుస్తోంది. అధికారులు, పాలకులు స్పందించి వసతులు కల్పించాలి.

– ఎస్.శ్రీనివాస్, స్థానికుడు

నిర్లక్ష్యం వీడాలి

దహన సంస్కారాలను గౌరవప్రదంగా జరిపించు కునేందుకు ప్రభుత్వం వైకుంఠధామాలు ఏర్పాటు చేయడం మంచి విషయమే అయినప్పటికీ.. కొంత మంది నిర్లక్ష్యం మూలంగా వైకుంఠధామాల్లో వస తులు కరువవుతున్నాయి. తగిన వసతులు కల్పిం చాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించాలి.

– సీహెచ్.రామకృష్ణ, స్థానికుడు

నీటి సౌకర్యానికి ఇబ్బందులు

ఎవరైనా మరణించిన వ్యక్తి అంత్యక్రియలు నిర్వ హించిన తర్వాత మైల స్నానం చేసేందుకు వైకుంఠ ధామంలో సౌకర్యం లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. నీటి కోసం ట్యాంకర్లు, ట్రస్టుల వారిని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. వైకుం ఠధామంలోనే బోర్ ఏర్పాటు చేస్తే నీటి తిప్పలు తప్పుతాయి.

– బి.నాగేశ్వరరావు, స్థానికుడు